క్లుప్తంగా

నాగులచవితి ఏర్పాట్ల పరిశీలన

ముదినేపల్లిరూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరిగే నాగులచవితి వేడుకకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. భక్తులకు తగిన ఏర్పాట్లు చేసినట్లు సహాయ కమిషనర్ నేల సంధ్య, చైర్మన్ శొంఠి నాగరాజు గురువారం తెలిపారు. శాశ్వత, తాత్కాలిక క్యూలు ఏర్పాటు చేసి భక్తులకు సులభతరంగా స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



జమీదగ్గుమిల్లి(పామర్రు): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు తమ విద్యార్థులు ఎంపికైనట్లు హైస్కూల్ హెచ్ఎం టి.హనుప్రసాద్ తెలిపారు. మండల పరిధి జమీదగ్గుమిల్లిలోని జెడ్పీ హైస్కూల్లో విజేతలను గురువారం అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. ఈనెల 15న సున్న గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల ఎంపికలో హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. అండర్–14 బాలికల విభాగంలో కూనపరెడ్డి సుష్మ మైత్రేయి, అండర్–17 బాలికల విభాగంలో కూన శివ నందిని ఉత్తమ క్రీడా ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని చెప్పారు. ఈ నెల 18 నుంచి 21వ వరకు జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. విజేతలను, వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీ బాదర్ల రాములను హెచ్ఎం, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, గ్రామ సర్పంచ్ కె.చంద్రశేఖర్‌రావు,టీచర్లు అభినందించారు.

ఉప సర్పంచ్‌ల ఎన్నిక ఏకగ్రీవం



తోట్లవల్లూరు: ఐలూరు ఉప సర్పంచ్‌గా లోయ గోపిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు ఉప సర్పంచ్‌గా పనిచేసిన బీవీ కోటేశ్వరరావు వ్యక్తిగత కారణాలతో నెల రోజుల క్రితం రాజీనామా చేశారు. దీంతో ఉప సర్పంచ్ ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల అధికారిగా మొవ్వ ఈవోపీఆర్డీ సీతారామరాజు వ్యవహరించారు. సర్పంచ్ పిరాటి సుజాత, కార్యదర్శి సుభాష్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు ఎన్నిక

కైకలూరు: తామరకొల్లు పంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింది. పంచాయతీ 6వ వార్డు సభ్యుడు కలిదిండి శ్రీనివాసరావు ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన 4వ వార్డు సభ్యురాలు చిట్టేటి హేమలత అనివార్య కారణాలతో పదవి నుంచి తప్పుకోవడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల అధికారిగా మండవల్లి ఈఓపీఆర్డీ ఆనంద్ వ్యవహరించారు. ఉప సర్పంచ్‌గా ఒకే ఒక్క నామినేషన్ రావడంతో వార్డు సభ్యులు ఆయనను బలపర్చారు. సర్పంచ్ భట్రాజు శివాజీ, కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి జీఈసీలో రజతోత్సవ క్రీడా పోటీలు



గుడ్లవల్లేరు: శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఈ పోటీలకు 2,500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారన్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో వేర్వేరుగా బాస్కెట్ బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాలేజీ సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, మెంటార్ డాక్టర్ బి.కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, పీడీ మత్తి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



గుడివాడటౌన్: ఆల్ ఇండియా 20వ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారని కేకేఆర్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. అండర్–14 కటా విభాగంలో కె.వేదశ్రీ నాగేంద్రకుమార్ ప్రథమ స్థానం సాధించారన్నారు. విజయవాడలో జరిగిన 22వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2023 పోటీల్లో మరో విద్యార్థి కె.దీపక్ కృష్ణసాయి ప్రథమ స్థానం సాధించారన్నారు. విజేతలను, కోచ్ ఎన్.వెంకటేశ్వరరావును పాఠశాల ప్రిన్సిపాల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీనాలు అభినందించారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు

మండవల్లి: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని భైరవపట్నం సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి గురువారం పాల్గొన్నారు. సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగురవేశారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, ముంగర మల్లికార్జునరావు, సర్పంచ్ నీలపాల శివనాగేంద్ర, ఎంపీటీసీ సభ్యులు నాగదాసి కిరీటిరాజు, సొసైటీ అధ్యక్షుడు వెంకటరత్నం, మాజీ సర్పంచ్ జి.భాస్కరరాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కైకలూరు: కైకలూరు–1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్‌తో కలిసి అభివృద్ధి వివరాల బోర్డు, పార్టీ జెండాను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న తాను సీఎం జగన్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై వైఎస్సార్ సీపీలో చేరానన్నారు. సీఎం తనపై నమ్మకంతో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని తెలిపారు. రానున్న రోజుల్లో అఖండ మెజారిటీతో వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, పార్టీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిదిండి: కలిదిండి–1 లో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్‌తో కలిసి ప్రారంభించారు. పార్టీ జెండాను ఎగురవేసి, సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యులు బొర్రా సత్యవతి, సర్పంచ్ మాసిముక్కల మారుతి ప్రసన్న, వైస్ ఎంపీపీలు కట్టా నాగలక్ష్మి, కూసంపూడి కనక దుర్గారాణి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షులు పాము రవికుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముదినేపల్లిరూరల్: మండలంలోని దేవపూడిలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు దూలం వీరశ్యాంఫణికుమార్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ దాసరి కాశీ అన్నపూర్ణ, ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కట్టా మహేష్, నాయకులు మోత్రు ఏసుబాబు, సర్పంచ్‌లు శీలం రామకృష్ణ, శింగనపల్లి రామకృష్ణ, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత పాల్గొన్నారు.



భైరవపట్నంలో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

గుడివాడరూరల్: భవిష్యత్ తరాల అభివృద్ధికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. మోటూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, సర్పంచ్ కొరగంటి పద్మ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, నాయకులు గద్దె వెంకట రామాంజనేయులు, కొరగంటి పండు, కారే జోసఫ్, ఇమ్మడి అశోక్‌కుమార్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం ఇలపర్రు గ్రామ శివారు లక్ష్మీనరసింహాపురంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ నత్తా మరియమ్మ, ఎంపీటీసీ బొడ్డుపల్లి రంగమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, ఎంపీడీవో వీఎస్ నాగేశ్వరరావు, గ్రామ సెక్రటరీ వినోద్‌కుమార్, నాయకులు రోమేశ్వరరావు, నాగూర్‌బాబు, అబ్రహాం, లాజరు, నాగేశ్వరరావు, దామోదరరావు, సత్యన్నారాయణ, సీహెచ్ పెద్దిరాజు, మిల్కిరాజు, చార్లెస్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: పేదల సంక్షేమం జగనన్నకే సొంతమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. పల్లెకు పోదాం కింద డోకిపర్రులో వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ది పొందిన లబ్దిదారులకు అవగాహనా సదస్సులను నిర్వహించారు. కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీవో డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, నాయకులు కనుమూరి రామిరెడ్డి, కోటప్రోలు నాగు, పెన్నేరు ప్రభాకరరావు పాల్గొన్నారు.



దేవరపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్మోహన్‌రెడ్డి, నాయకులు

పామర్రు: సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ కోరారు. పామర్రు గ్రామంలోని సచివాలయం–2 పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల బోర్డును, జెండా దిమ్మను ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పి.రత్నకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: దేవరపల్లిలో పల్లెకుపోదాం, రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాలు జరిగాయి. గ్రామ సచివాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, గ్రామస్తులతో మమేకమయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు జొన్నల బ్రహ్మానందరెడ్డి, నడకుదురు రాజేంద్ర, ఎంపీటీసీ సభ్యుడు మరీదు మధుబాబు, మర్రెడ్డి శేషిరెడ్డి, దేవరపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పమిడిముక్కల: హనుమంతపురంలో పల్లెకుపోదాం, రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాలు గురువారం సాయంత్రం జరిగాయి. గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ ఆవిష్కరించారు. గ్రామ కన్వీనర్ పోరంకి శ్రీనివాసరాజు, సచివాలయ కన్వీనర్ కాగిత ముత్యాలు, నాయకులు పాతూరి చంద్రపాల్, మురాల రంగబాబు పాల్గొన్నారు.

వానపాముల(పెదపారుపూడి): వానపాముల సచివాలయం వద్ద పల్లెకు పోదాం, ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాలు గురువారం సాయంత్రం జరిగాయి. సచివాలయం వద్ద ఎంపీపీ గోగం సురేష్, సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణుకొల్లు శివరామప్రసాద్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమల యాత్ర

కైకలూరు: సైకిళ్లపై ఇద్దరు అయ్యప్ప మాలధారులు శబరిమల యాత్రకు గురువారం బయలుదేరారు. ఆచవరానికి చెందిన మాడపాటి వీర్రాజు, నారగాని నాగేశ్వరరావు తొలిసారి సైకిల్ యాత్ర చేపట్టారు. శబరిమల చేరడానికి 15 రోజులు పడుతోందన్నారు. లావేటి వీర శివాజీ, చింతయ్య, బాలాజీ, సహచర స్వాములు సాగనంపారు.

పీఏసీఎస్‌లలో ఆన్‌లైన్ చెల్లింపులపై కళాజాతా

గుడివాడరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పీఏసీఎస్‌లలో ఆన్‌లైన్ చెల్లింపులు చెల్లించే విధంగా రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాతా బృందం సభ్యులచే అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నామని పీఏసీఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మోటూరు గ్రామంలో సొసైటీ వద్ద జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో, నాబార్డు సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రైతులకు, ప్రజలకు ఆన్‌లైన్ చెల్లింపులపై కళాజాతా బృందం సభ్యులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు 70వ సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటీ వద్ద ఆయన జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఇమ్మడి వీరనరసింహారావు, సొసైటీ కార్యదర్శి నారాయణరావు, కళాజాతా బృందం సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ

పామర్రు: మహిళలకు ఎల్లప్పుడూ రక్షణ కవచంలా ఉండే దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ అన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద దిశ యాప్‌పై స్థానికులకు అవగాహన కల్పించి వారికి యాప్‌ను డౌన్‌లోడ్ గురువారం చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే యాప్‌లోని బటన్‌ను నొక్కితే సమాచారం దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుతుందన్నారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారని చెప్పారు. కార్యక్రమంలోపామర్రు సీఐ సుభాకర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్: దిశ యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉంటుందని గుడివాడరూరల్ సీఐ ఏసుబాబు పేర్కొన్నారు. గుడివాడ రూరల్ సర్కిల్ పరిధిలో దిశయాప్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సీఐ ఏసుబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జాషువా ఆదేశానుసారం , గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో నియోజకవర్గ వ్యాప్తంగా వాహనదారులకు, మహిళలకు దిశయాప్ ప్రాధాన్యత, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దిశ యాప్‌తో కలిగే ప్రయోజనాలను సీఐ వివరించారు. తొలుత గుడివాడ మండలం మల్లాయపాలెం వద్ద ఎస్ఐ ఎల్ఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న దిశయాప్ అవగాహనను సీఐ పరిశీలించి పలు సూచనలు చేశారు.



పామర్రులో అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

పలు మండలాల్లోనూ పర్యటించారు.

గుడివాడటౌన్: ప్రభుత్వం మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో మహిళలపై దాడులు గణనీయంగా తగ్గాయని వన్‌టౌన్ ఎస్ఐ జి.గౌతమ్ కుమార్ అన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, 7, 8 వార్డుల ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు జి.భవాని, ఎస్.నాగమణి, హెడ్ కానిస్టేబుల్ వెంకట స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: పెదపారుపూడి సెంటర్‌లో ఎస్ఐ పల్లా నాగకళ్యాణి ఆధ్వర్యంలో మెగా దిశ యాప్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ దిశ యాప్ మీ చెంత ఉంటే మీకు రక్షణగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. 200 మందితో మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

జమీగొల్వేపల్లి(పామర్రు): పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ రూపకర్త అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వల్లభనేని వేణుగోపాలరావు(బుల్లిబాబు) అన్నారు. జమీగొల్వేపల్లిలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించారు. స్థానికులు పి.వెంకట ధర్మారావు, డి.చంద్రశేఖర ఆజాద్, గుమ్మడి ఉషాదేవి, గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్, గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు. పామర్రులోని శాఖ గ్రంథాలయంలో వెంకట రమణయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి జి.ఝాన్సీ రాణి, పశు వైద్యులు ఎం.రామాంజనేయులు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండలంలోని పెదపారుపూడి, యలమర్రు, వెంట్రప్రగడ గ్రామాల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. వెంట్రప్రగడలో ర్యాలీ నిర్వహించారు. పెదపారుపూడి హైస్కూల్ నిర్వహించిన పోటీలను హెచ్ఎం భవాని పర్యవేక్షించారు. గ్రంథాలయ అధికారులు ఎంవీఎస్ శ్రీలక్ష్మి, పి.రవిచంద్ర, రహీం పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు, అంగలూరు గ్రంథాలయాల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కౌతవరం, డోకిపర్రు గ్రంథాలయాల్లో వారోత్సవాలను చేపట్టారు. గ్రంథాలయాధికారులు టి.వాణి, పి.వి.వి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తమిరిశ శాఖా గ్రంథాలయంలో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ముదినేపల్లిరూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత గ్రంథాలయాధికారి ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి ఎస్.శ్రీదేవి ఆధ్వర్యంలో జల సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

గుడివాడటౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట్రామయ్య, దాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు నివాళులర్పించారు. వక్తలు పీవీ రాఘవాచారి, దుగ్గిరాల ఆనంద మోహన్‌బోస్, గ్రంథాలయ అధికారి బీరం వెంకట రమణ పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఇన్‌చార్జి పి.సునీత, సిబ్బంది పాల్గొన్నారు. తమిరిశ, నందివాడ శాఖా గ్రంథాలయాల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం పి.రవికుమార్, గ్రంథాలయాల ఇన్‌చార్జిలు లంకపల్లి జయరాజు, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, హైస్కూల్ హెచ్ఎం పి.ప్రసాద్ అన్నారు. మండవల్లి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి షేక్ పర్వీన ఆధ్వర్యంలో వారోత్సవాలు జరిపారు. హైస్కూల్ లైబ్రేరియన్ నాగమల్లేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: అగినపర్రు శాఖా గ్రంథాలయంలో డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్యల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలను గ్రంథ పాలకులు లావణ్య నిర్వహించారు. సీఆర్పీ పామర్తి నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కైకలూరు: సమాజంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో గొప్పదని హైకోర్టు న్యాయవాది రుద్రపాక రత్నారావు అన్నారు. కైకలూరు శాఖ గ్రంథాలయంలో వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠనం నిర్వహించారు. విశ్రాంత హెచ్ఎం సీహెచ్ పార్వతీశం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగించారు. గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు ఆరిషా షేక్, ఆఫిజున్నీసా, నసిలా భేగం, ఎస్‌కే.దాహిరా, గ్రంథాలయ సహాయకులు ఏ.లక్ష్మీ, వాణి, రాంబాబు పాల్గొన్నారు.

కలిదిండి: పుస్తకాలు చదవడం వలన జ్ఞాపకశక్తి, తెలివితేటలు పెంపొందించుకోవచ్చునని ఎంఈవో పి.ప్రభాకర్‌రావు అన్నారు. కలిదిండి గ్రామంలో శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయాధికారి జె.రమేష్ పాల్గొన్నారు. కోరుకొల్లు గ్రంథాలయంలో క్విజ్ పోటీలు నిర్వహించామని గ్రంథాలయాధికారి రాఘవులు తెలిపారు. ఉపాధ్యాయులు జి.మాడుశ్లేశ్వరరావు, ఎ.నరేష్, బి.వర్మ పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

- మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి
- ఆళ్లవారిపాలెంలో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

తోట్లవల్లూరు: రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు. మండలంలోని చాగంటిపాడు శివారు ఆళ్లవారిపాలెంలో రూ.65 లక్షలతో నిర్మించనున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణితో కలిసి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడలలో అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎంపీ అన్నారు. వచ్చే ఏడాది ఖరీఫ్‌కు ముందే బందరు పార్లమెంట్ పరిధిలో డ్రెయిన్ల పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో నగదు చెల్లింపులు జరిపేలా కృషి చేస్తామన్నారు. రూ. 4 కోట్ల సీఎస్సార్ నిధులతో అవనిగడ్డ, పెడన, గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లో కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గాల అభివృద్ధికి ఎంపీ కృషి

సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో బందరు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి ఎంపీ బాలశౌరి విశేష కృషి చేస్తున్నట్లు జ్ఞానమణి అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడేలా, జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, మాజీ ఎంపీపీ గనోజమ్మ, సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, ఉప సర్పంచ్ మర్రెడ్డి శేషిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఆళ్ల సాంబిరెడ్డి, చాగంటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ఆళ్లవారిపాలెంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ బాలశౌరి, జ్ఞానమణి, నాయకులు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

గుడివాడరూరల్: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని ఎంపీపీ గద్దె పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లు పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లి గ్రామానికి చెందిన బత్తిన కోటేశ్వరమ్మ పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇటీవల కాలి బూడిదై కట్టుబట్టలతో మిగిలారు. ఈ క్రమంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) రూ.10 వేలు, గ్రామ సర్పంచ్ మేడేపల్లి అదృష్టకుమారి రూ.10 వేలు మొత్తం రూ.20 వేలను అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ప్రజాప్రతినిధులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి అందాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందచేసేందుకు ఎమ్మెల్యే కొడాలి నాని సహకారంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ సీపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, నాయకులు మేడేపల్లి జ్ఞానేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితులను ఓదార్చుతున్న ఎంపీపీ పుష్పరాణి, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, విక్టర్

విద్యార్థులు క్రీడల్లోనూ ఆసక్తి పెంచుకోవాలి

గుడివాడ డీవైఈవో పద్మారాణి

జమీగొల్వేపల్లి(పామర్రు): విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని గుడివాడ డీవైఈవో ఐ.పద్మారాణి తెలిపారు. మండల పరిధి జమీగొల్వేపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. హైస్కూల్ రికార్డులను, రిజిష్టర్లను, మధ్యాహ్న భోజన పథకాన్ని, పాఠశాలలోని తరగతి గదులను, విద్యా అవసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రభుత్వం మంచి ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని చెప్పారు. గన్నవరం హైస్కూల్‌లో ఈ నెల 14న జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్లలో పాఠశాల విద్యార్థులు కె ఊర్వ, కె.ధనలక్ష్మి, కె.శ్రీనివాసరావు ఉత్తమ ప్రదర్శన కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.ఉషారాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న డీవైఈవో పద్మారాణి

ఆర్పీలు అలసత్వం వహిస్తే చర్యలు

గుడివాడటౌన్: డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు, ఇతర అంశాల్లో ఆర్పీలు కేవలం వారికి సూచనలు ఇచ్చి నడిపించాలే తప్ప ఇతర విషయాల్లో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ పి.శివరామ్ ప్రసాద్ తెలిపారు. స్థానిక కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో గుడివాడ అర్బన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలకు చెందిన ఆర్పీలు, ఏపీఎంలు, సీసీలు, సీవోలు, సమఖ్య సంఘాల అధ్యక్షులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్‌గా ఆర్పీలు గాని వారి కుటుంబ సభ్యులు గాని వ్యవహరించవద్దన్నారు. అదేవిధంగా రుణాలు ఇప్పించే విషయంలో కమీషన్లు, బలవంతపు వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక బ్యాంకుల విషయంలో చార్జీలు అంటూ గ్రూపుల నుంచి డబ్బు వసూళ్లు చేస్తే వేరే బ్యాంకుకు మారుస్తామని చెప్పారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఈ విషయాలు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చాయన్నారు. సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, కృష్ణాజిల్లా ఐబి సుందరరావు, పార్టీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, సీఎంఎం సుజాత పాల్గొన్నారు.



గుడివాడలో మాట్లాడుతున్న పీడీ శివరామ్ ప్రసాద్

ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కైకలూరు: భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేకావసరాల కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని ఫిజియోథెరపిస్ట్ జేమ్స్ తెలిపారు. కైకలూరు భవిత కేంద్రంలో పలువురు చిన్నారులకు గురువారం ఆయన సేవలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీ, ఆటిజం, మస్క్యులర్ డిస్ట్రోఫీ సమస్యలతో బాధపడే దివ్యాంగ చిన్నారులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు జి.వెంకటలక్ష్మి, బి.సుధాకర్, దివ్యాంగ చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ముదినేపల్లిరూరల్: పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపిన స్థానిక జెడ్పీహైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులకు గురువారం ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ఎన్నారై దొడ్డపనేని బాబురావు, ప్రసూనా దంపతులు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. హెచ్ఎంవై.విజయ్‌కుమార్, దాతల ప్రతినిధులు అబ్బూరి రత్నలక్ష్మి, వై.ధీరజ్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఏలూరు వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది. ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ షేక్ ముజఫర్ తండ్రి ముస్తాఫా మార్ట్‌గేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. ఏలూరు జిల్లా కైకలూరు సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం. 3[illegible]82 / 2015 కైకలూరుకు చెందిన ఆర్.యస్.నెం 473/2లో ఆర్‌సీసీ భవనం 4 సెంట్లు స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: షేక్ సుభానీ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సీతా శ్యామలరావు భవనం.

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L.,
అడ్వకేటు, పాలకొల్లు. సెల్ నెం.94904 33732